www.ninadam.in
# నినాదం
తెలుగు దిన పత్రిక
నిఖార్సైన జర్నలిజం
గురువారం ఏప్రిల్ 23 2026
ninadam.in
EVENING 6 PM
డిజిటల్ ఎడిషన్



## టార్గెట్లు కాదు.. భద్రతే ముఖ్యం

- సైబర్ మోసాల కట్టడిపై బ్యాంకులతో హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉన్నతస్థాయి సమావేశం
- విదేశాల కేంద్రంగా సైబర్ మోసాలు.. బ్యాంకు అధికారుల పాత్రపై సీపీ ఆందోళన

హైదరాబాద్, ఏప్రిల్ 23 (నినాదం):

సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయడంలో బ్యాంకులు కీలకపాత్ర పోషించాలని, 'జీరో మ్యూల్ అకౌంట్లు'

02

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు భాజపా పూర్తి మద్దతు - కిషన్‌రెడ్డి

సికింద్రాబాద్ ఏప్రిల్ 23 (నినాదం):



ఆర్టీసీ కార్మికుల సమ్మెకు భాజపా పూర్తి మద్దతు ఇస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని సీతాఫల్‌మండీలో అంగన్వాడీ

02

## బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు

హైదరాబాద్, ఏప్రిల్ 23 (నినాదం):



వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ "శ్రీ సాగర భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఉ 2026"ను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం, వాకిటి శ్రీహరి మహర్షి భగీరథుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, లాంఛనప్రాయంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బీసీ అసోసియేషన్ నాయకుడు జజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాలమాయదేవి, బీసీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, మరియు సాగర సామాజిక వర్గ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, శ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా సాగర సామాజిక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. డిమాండ్లు చేయడం దాటి, సమాజం స్పష్టమైన ఫలితాలను సాధించడంపై దృష్టి పెట్టాలని, అంకితభావంతో కూడిన "భగీరథ ప్రయత్నాల" ద్వారా మాత్రమే విజయం సాధ్యమవుతుందని ఆయన నొక్కిచెప్పారు. సాగర సమాజం సమస్యలపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉందని ఆయన

02



## కల్లులో కల్తీకి డ్రగ్స్..

### హైదరాబాద్‌లో రూ.17 కోట్ల మత్తుపదార్థాలు సీజ్!

- మౌలాలిలో రూ.17.40 కోట్ల విలువైన అల్ప్రజోలామ్ స్వాధీనం
- ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న అధికారులు

హైదరాబాద్, ఏప్రిల్ 23 (నినాదం):

హైదరాబాద్ నగరంలో సంచలనం రేపిన భారీ డ్రగ్స్ రాకెట్‌ను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) అధికారులు ఛేదించారు. మౌలాలి పారిశ్రామిక వాడలోని ఓ కెమికల్ యూనిట్ ముసుగులో అక్రమంగా డ్రగ్స్ తయారు చేస్తున్న కేంద్రాన్ని గుర్తించి మెరుపుదాడి చేశారు. ఈ ఆపరేషన్‌లో సుమారు రూ.17.40 కోట్ల విలువైన 69.6 కిలోల అల్ప్రజోలామ్ అనే మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఎన్‌సీబీ అధికారుల కథనం ప్రకారం, మౌలాలిలోని ఓ పారిశ్రామిక యూనిట్‌లో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు అందిన పక్కా సమాచారంతో ఈ దాడులు నిర్వహించారు. అక్కడి రెండు

02

## యోగి నాయకత్వంపై బీజేపీ హైకమాండ్ క్లారిటీ

- వచ్చే ఏడాది యూపీ అసెంబ్లీ ఎన్నికలు
- యోగి నాయకత్వంలోనే ఎన్నికలకు వెళతామన్న నితిన్ నబీన్
- ఇప్పటికే మిషన్ 2027 పేరుతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన సమాజ్‌వాదీ పార్టీ

పాట్నా, ఏప్రిల్ 23 (నినాదం) :

వచ్చే ఏడాది జరగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు? అనే ప్రశ్నకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టమైన సమాధానం

02



## సిద్దిపేటలో బేకర్ హ్యూస్ కొత్త తయారీ కేంద్రం ప్రారంభం



సిద్దిపేట, ఏప్రిల్ 23 (నినాదం) :

సిద్దిపేట జిల్లా, ములుగు మండలం, తునికి బొల్లారం గ్రామంలోని టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్‌లో గల "ఆజాద్ – సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ & ఇన్నోవేషన్ సెంటర్"లో, 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన "బేకర్ హ్యూస్ కోసం ప్రత్యేక లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ"ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గురువారం లాంఛనంగా ప్రారంభించారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ కంపెనీ అయిన బేకర్ హ్యూస్, ఆయిల్‌ఫీల్డ్ సర్వీసెస్ & ఎక్విప్‌మెంట్ (OFSE), ఇండస్ట్రియల్ & ఎనర్జీ టెక్నాలజీ (IET), మరియు టెక్నాలజీ & డిజిటల్ సొల్యూషన్స్ వంటి రంగాలలో 120కి పైగా దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. కొత్తగా ప్రారంభించిన ఈ యూనిట్, కంపెనీ యొక్క ఇండస్ట్రియల్ & ఎనర్జీ

02



## రాజకీయ విరామం తీసుకోవాల్సిన సమయం వచ్చింది

### మల్లికార్జున ఖర్గేపై రామచందర్ రావు సెటైర్లు

- ఖర్గే రాహుల్ గాంధీ కనుసన్నల్లో నడుస్తున్నాడన్న రాంచందర్ రావు
- వయసు రీత్యా రిటైర్మెంట్ తీసుకోవడం బెటర్ అని ఎద్దేవా

హైదరాబాద్, ఏప్రిల్ 23 (నినాదం):

ఎన్నికల వేళ రాజకీయ విమర్శలు తారస్థాయికి చేరుకున్నాయి. ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో, కేంద్ర ఎన్నికల సంఘం ఆయనకు నోటీసులు జారీ

02

## రెండోరోజూ కొనసాగిన ఆర్టీసీ సమ్మె

### ఎక్కడిక్కడే నిలిచిపోయిన బస్సులు

### బలవంతంగా నడడిపేందుకు యత్నలు

### పలుచోట్ల కార్మికులను అదుపులోకి తీసుకున్న పోలీసులు





**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె గురువారం కూడా కొనసాగింది. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు నానా యాతన పడుతున్నారు. తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఆర్టీసీ కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతు న్నది. పోలీసుల పహారాలో బస్సుకు ఒక కానిస్టేబుల్‌ను పెట్టి బలవంతంగా బస్సులను నడుపాలని చూస్తున్నది. అయినప్పటికీ ఆర్టీసీ కార్మికులు తెల్లవారుజాము నుంచే బస్సుల వద్దకు చేరి ఒక్క బస్సును కూడా కదలనీయలేదు. పోలీసులు బలవంతంగా ఆర్టీసీ కార్మికులను అరెస్ట్ చేసినా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.**

హైదరాబాద్, ఏప్రిల్ 23 (నినాదం):

బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలను ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులు అధిక ధరలు చెల్లించ ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. మెదక్ ఆర్టీసీ డిపో నుంచి ఈరోజు తెల్లవారుజామున బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్రయత్నం చేయగా కార్మికులు అడ్డుకోవడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. గురువారం తెల్లవారుజామున ఆర్టీసీ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య బస్సులు నడిపేందుకు డిపో నుంచి బస్టాండ్ వరకు బస్సులు తీసుకురాగా కార్మికులు సమాచారం తెలుసుకొని భారీ సంఖ్యలో చేరుకొని అడ్డుకున్నారు. ఆర్టీసీ బస్సులను అడ్డుకోవడంతో పోలీసులు కార్మికులను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9డిపోల్లో

02



## తమిళనాడులో పోలింగ్...

- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు
- ఓటేసిన సినీనటులు రజనీ, కమల్, అజిత్ తదితరులు
- ఓటేసిన చిదంబరం, స్టాలిన్ , ఉదయనిధి

02

చెన్నై, ఏప్రిల్ 23 (నినాదం):

తమిళనాడు అసెంబ్లీ పోలింగ్ గురువారం ఉదయం ప్రారంభం అయ్యింది. ఓటర్లు ఓటేసేందుకు బారులు తీరారు. పలువురు ప్రుఖులు ముందుగానే వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు హీరోలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ చెన్నైలోని స్టెల్లా మారిస్ కాలేజీలో



## బాధితులకు అండగా ఉంటా

- తనపై ఆరోపణల మీద మరోసారి స్పందించిన మంగ్లీ
- ఈ కేసుతో తనకు సంబంధం లేదన్న సింగర్ మంగ్లీ
- బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ

02



## ఓటు వేయడం బాధ్యతగా గుర్తించండి

- తమిళనాడు, బెంగాల్ ఓటర్లకు మోడీ పిలుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 (నినాదం):

తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో పోలింగ్ సందర్భంగా.. ఓటర్లు తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ముఖ్యంగా తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల

02

## మూడోరోజు సింగపూర్‌లో మంత్రుల పర్యటన

- ప్రతిష్టాత్మకమైన పీఎస్‌ఏను సందర్శించిన బృందం



అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం):

ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం సింగపూర్‌లో మూడో రోజు గురువారం పర్యటిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పీఎస్‌ఏను సందర్శించింది. పోర్టు నిర్వహణలో

02

## రెండో రోజుకు చేరుకున్న ఆర్టీసీ సమ్మె



- నర్సంపేటలో నిప్పంటించుకున్న బస్సు డ్రైవర్

నర్సంపేట ఏప్రిల్ 23 (నినాదం) :

ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించడం లేదంటూ ఒక కార్మికుడు ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేడు రెండవ రోజుకు చేరుకుంది. పలుచోట్ల ఉద్యోగులు నిరసన తెలుపుతున్నారు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో

## ఏప్రిల్ 25న బాధ్యతలు స్వీకరించనున్న ఏపీ హైకోర్టు కొత్త సీజే జస్టిస్ లిసా గిల్

- ఏపీ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్
- రేపు పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్
- ఏప్రిల్ 25న బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ లీసా గిల్
- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు మేరకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి

అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం) :

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ లీసా గిల్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నిన్న అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనుండటంతో, ఏప్రిల్ 25న

02



## గ్రీన్ ఎనర్జీతోనే ఏపీకి భవిష్యత్తు


- పరిశ్రమల రాకతో మెండుగా ఉద్యోగావకాశాలు
- ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన పనిలేదు
- రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు

**విశాఖకు ఎక్కువ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇక్కడ పరిశ్రమలో ఈ ప్రాంతం అభివృద్ధికి అవకాశాలు పెరిగాయని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వస్తున్నాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో పర్యటించిన సీఎం.. రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గ్రీన్ ఎనర్జీతోనే ఏపీకి భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తామని.. అన్ని బస్సులను ఏసీ బస్సులుగా మారుస్తామని చెప్పారు. అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లా చేస్తామని అన్నారు. ఈ జిల్లాను అదృష్టం వరించిందని.. భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. దేశంలోనే అనకాపల్లి నంబర్‌వన్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. భారీ పెట్టుబడులతో అనకాపల్లి జిల్లా అదరగొడుతోందని, దేశంలోనే నంబర్ వన్ జిల్లాగా తయారవుతుందని తెలిపారు. రాంబిల్లిలో రూ.5,400 కోట్ల పెట్టుబడితో రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ నిర్మిస్తున్న క్లీన్ ఎనర్జీ ప్లాంట్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు.**

### మరో రంగారెడ్డి కానున్న అనకాపల్లి

అనకాపల్లి, ఏప్రిల్ 23 (నినాదం):

ఇటీవలే రూ.1.36 లక్షల కోట్లతో ఆర్సెలర్ మిత్తల్ స్టీల్ కంపెనీకి శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ప్రాజెక్టు ద్వారా 2,100 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది. అత్యంత వెనుకబడిన తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా దేశంలో ధనిక జిల్లాగా మారింది. ఇప్పటికే విశాఖలో పూర్తిగా పరిశ్రమలు వచ్చాయి. ఇకపై ఏ పెట్టుబడులు వచ్చినా అనకాపల్లి జిల్లాకే వస్తాయి. అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా చేసే బాధ్యత నాది. రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాంబిల్లిలోని సోలార్



02

EVENING 6PM 03
ninadam.in
నినాదం
తెలుగు దిన పత్రిక
నిఖార్సైన జర్నలిజం
డిజిటల్ ఎడిషన్
గురువారం ఏప్రిల్ 23 2026

# అనకాపల్లి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

- రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపన
- రూ.5,400 కోట్ల భారీ పెట్టుబడితో రెండు ప్రాజెక్టులు
- ఈ ప్రాజెక్టుల ద్వారా 2,100 మందికి ఉద్యోగ అవకాశాలు
- రెండేళ్లలో పూర్తికానున్న ప్రాజెక్టుల నిర్మాణం

**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం) :** సీఎం చంద్రబాబు నాయుడు నేడు అనకాపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లాలోని రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబస్ సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.5,400 కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మందికి ఉపాధి లభించనుంది. ఈ పెట్టుబడిలో భాగంగా రెండు కీలక ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి భూమి పూజ చేయనున్నారు. రూ.4,200 కోట్ల వ్యయంతో 6.5 గిగావాట్ల సామర్థ్యంతో సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్‌ను, రూ.1,200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టును నిర్మించనున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణం రానున్న రెండేళ్లలో పూర్తికానున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2,100 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టు రాకతో అనకాపల్లి జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు ఇవాళ ఉదయం 9.30 గంటలకు అమరావతి నుంచి బయలుదేరారు. ఉదయం 11.10 గంటలకు జెడ్. చింతువకు చేరుకుని, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తారు.





# ఏపీలో కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం కసరత్తు

- తొలి విడతగా వితంతువులకు జూన్ 12 నుంచి పింఛన్లు
- రాష్ట్రవ్యాప్తంగా 1.53 లక్షల మందికి కొత్తగా ప్రయోజనం
- ఆ తర్వాత దివ్యాంగులకు కొత్త పింఛన్లు ఇచ్చే యోచన
- కొత్త పింఛన్ల కోసం 10 లక్షల దరఖాస్తులు వస్తాయని అంచనా

**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం) :** ఏపీలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మందికి కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్త పింఛన్ల మంజూరుకు కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ నుంచి తొలి విడతగా వితంతువులకు నెలకు రూ.4,000 చొప్పున పింఛన్లు అందించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ మేరకు అర్హుల గుర్తింపు, నిధుల సమీకరణపై అధికారులు దృష్టి సారించారు. అధికారిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో కొత్తగా 1.53 లక్షల మంది వితంతు పింఛన్‌కు అర్హులుగా ఉన్నారు. వీరందరికీ పింఛన్లు మంజూరు చేస్తే, ప్రభుత్వానికి నెలకు రూ.61 కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు లెక్కగట్టారు. కాగా, కూటమి ప్రభుత్వం ఇప్పటికే పింఛన్ తీసుకునే భర్త మరణిస్తే, వారి భార్యలకు 'స్పౌజ్' కేటగిరీ కింద వెంటనే పింఛన్ మంజూరు చేస్తోంది. ఈ విధానంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు సుమారు 2.30 లక్షల మందికి కొత్తగా పింఛన్లు అందాయి. అయితే, 60 ఏళ్లలోపు మగవారికి పింఛన్లు అందకపోవడంతో భర్త చనిపోయిన మహిళలకు వితంతు కోటాలో పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వితంతు పింఛన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత, దివ్యాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దివ్యాంగుల కేటగిరీలో సుమారు లక్ష మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. అయితే, ప్రస్తుతం దివ్యాంగుల కోటాలో 6.50 లక్షల మంది పింఛన్ తీసుకుంటుండగా, వారిలో దాదాపు లక్ష మంది అనర్హులు ఉన్నారని ప్రభుత్వం గుర్తించింది. సదరం సర్టిఫికెట్లలోని లోపాలను సరిదిద్ది, అనర్హులను ఏరివేసే ప్రక్రియపై అధికారులు దృష్టి సారించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక, అర్హులైన దివ్యాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం వృద్ధులు, ఒంటరి మహిళలు, ఆరోగ్య పింఛన్లతో కలిపి మొత్తం 28 కేటగిరీలలో లబ్ధిదారులకు ప్రతినెలా పింఛన్లు పంపిణీ చేస్తోంది. కొత్త పింఛన్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కేటగిరీలలో కలిపి దాదాపు 10 లక్షల మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీరందరికీ పింఛన్లు మంజూరు చేస్తే, నెలకు రూ.400 కోట్లు, ఏడాదికి రూ.4,800 కోట్ల మేర అదనపు భారం పడనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దశలవారీగా అర్హులకు పింఛన్లు అందించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. దీనిపై త్వరలోనే పూర్తిస్థాయి స్పష్టత రానుంది.

# సీఎంపై సోషల్ మీడియా పోస్టుల కేసులో వైసీపీ నేత పూడి శ్రీహరికి ఎదురుదెబ్బ

- అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ కల్పించాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన హైకోర్టు
- ప్రస్తుతానికి అరెస్టు చేస్తారనడానికి ఆధారాల్లేవని స్పష్టం చేసిన న్యాయస్థానం
- కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా




**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం) :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టారన్న కేసులో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలంటూ ఆయన తరఫున దాఖలైన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. ప్రస్తుతం మిమ్మల్ని అరెస్టు చేస్తున్నట్లు ఎలాంటి ఆధారాలు లేనందున, ఈ దశలో తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించి నిన్న జస్టిస్ యాదవల్లి లక్ష్మణరావు ముందు విచారణ జరిగింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. తమకు సమాచారం ఇవ్వకుండానే కింది కోర్టు ఉత్తర్వులపై హైకోర్టు స్టే ఇచ్చిందని, అందువల్ల పోలీసులు తమ క్లయింట్లను అరెస్టు చేసే అవకాశం ఉందని, వారిని అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి, తమ ముందు ప్రస్తుతానికి అలాంటి సమాచారమేమీ లేదని పేర్కొన్నారు. కుప్పం కోర్టు ఇచ్చిన రిమాండ్ తిరస్కరణ ఉత్తర్వులను మాత్రమే సస్పెండ్ చేశామని, ఆ ఉత్తర్వులను కొట్టివేయలేదని స్పష్టం చేశారు. పోలీసుల తరఫున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా వేసింది. సీఎం చంద్రబాబుపై మార్ఫింగ్ ఫొటోలతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారన్న ఆరోపణలతో పూడి శ్రీహరి, పార్టీ కార్యకర్త గిరీష్ కుమార్ రెడ్డిపై కుప్పం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో వారిని రిమాండ్‌కు పంపాలన్న పోలీసుల అభ్యర్థనను కుప్పం కోర్టు తిరస్కరించగా, దాన్ని పోలీసులు హైకోర్టులో సవాలు చేసిన విషయం తెలిసిందే.

# కోర్టులో న్యాయవాదులకు తప్పిన ప్రమాదం..

గాలి ఆడక ఇబ్బందులు పడ్డ లాయర్లు



**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం) :** ఏపీలోని విజయవాడ కు చెందిన న్యాయవాదులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. దాదాపు గంటకు పైగా లిఫ్ట్ లో ఇరుక్కొని గాలి ఆరుగురు న్యాయవాదులు ఆడక ఇబ్బందులు పడ్డారు. విజయవాడ కోర్టు కాంప్లెక్స్‌లోని 7వ అంతస్తులో న్యాయవాదులు ఎక్కిన లిఫ్ట్ సాంకేతికలోపంతో మధ్యలోనే ఆగిపోయింది . దీంతో అందులో ఊపిరి ఆడక దాదాపు 40 నిమిషాల పాటు సతమతమయ్యారు. చివరకు టెక్నికల్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది లిఫ్ట్‌లోకి ఆక్సిజన్ పంపి లిఫ్ట్‌కు మరమ్మతులు చేయడంతో న్యాయవాదులు సురక్షితంగా కిందకు దిగడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. . చివరకు టెక్నికల్ సిబ్బంది మరమ్మతులు చేయడంతో న్యాయవాదులు సురక్షితంగా కిందకు దిగడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. కాగా భవనంలో తరుచు సాంకేతిక సమస్యలతో న్యాయవాదులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ న్యాయవాదులు కోర్టు ఆవరణలో కొద్దిసేపు నిరసన తెలిపారు. సాంకేతిక సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హంతకులను వైసీపీ ప్రోత్సహిస్తోంది

- సమాజం కోసం పనిచేసే నాయకులను టీడీపీ అందిస్తోందన్న సవిత
- వైసీపీ 'శవరాజకీయాలు' చేస్తోందని విమర్శ
- జగన్ నిర్ణయాల వల్ల బీసీలు, దళితులు నష్టపోతున్నారని వ్యాఖ్య



**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం) :** రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై మంత్రి సవిత మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ సమాజం కోసం పనిచేసే నాయకులను అందిస్తుంటే, వైసీపీ మాత్రం హంతకులను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. హత్యలు చేయడం, సాక్షులను బెదిరించడం, చివరికి న్యాయమూర్తులను కూడా లక్ష్యంగా చేసుకోవడం వైసీపీ అధినేత జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని ఆమె ఆరోపించారు. జగన్ బాటలోనే నడుస్తూ వైసీపీ నేతలు 'శవరాజకీయాలు' చేస్తున్నారని విరుచుకుపడ్డారు. దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి 'డోర్ డెలివరీ' చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు వంటి వారిని జగన్ వెనకేసుకురావడం ఆయన సైకోతనానికి పరాకాష్ఠ అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ఎక్కువగా నష్టపోతున్నది బీసీలు, దళితులేనని ఆమె పేర్కొన్నారు. గతంలో విచారణలో కొంత ఏమరపాటు ఉండి ఉండొచ్చేమో కానీ, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉందని, నిందితులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. బాబాయ్ గొడ్డలిపోటు వంటి సంఘటనలను గుర్తు చేస్తూ, చంపడం, రౌడీలను ప్రోత్సహించడమే ఆ పార్టీ అజెండా అని విమర్శించారు.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్ పులి మీద స్వారీ చేస్తున్నారు

- డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలు ప్రాధాన్యత కోల్పోతాయన్న నారాయణ
- ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లను పెంచుకోవాలని బీజేపీ చూస్తోందని విమర్శ



**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం) :** నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు తమ ప్రాధాన్యతను కోల్పోయే ప్రమాదం ఉందని సీపీఐ సీనియర్ నేత నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం సీట్ల సంఖ్య పెరగడం వల్ల ప్రయోజనం ఉండదని, అది అభివృద్ధిని కుంటుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. పునర్విభజన వల్ల పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కబడుతుందని, ఈ విషయాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి సీనియర్ నేతలు గుర్తించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. దక్షిణాదిలో బీజేపీకి ఆదరణ లేదన్న ఉద్దేశంతో, ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లను పెంచుకుని పార్లమెంట్‌లో ఏకపక్షంగా బిల్లులను ఆమోదించుకోవాలని కేంద్రం చూస్తోందని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును సాకుగా చూపి, దాని వెనుక డీలిమిటేషన్‌ను తీసుకురావడం బీజేపీ వేస్తున్న పెద్ద ఎత్తుగడ అని నారాయణ విమర్శించారు. మోదీ, అమిత్ షా వంటి నేతలకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ మద్దతు తెలపడం 'పులి మీద స్వారీ' చేయడమేనని, ఇది భవిష్యత్తులో రాష్ట్రానికి ప్రమాదకరమని హెచ్చరించారు.

# అమరావతి రాజధానిగా కొత్త మ్యాప్ విడుదల

- కొత్త మ్యాప్ విడుదల చేసన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించిన కేంద్ర ప్రభుత్వం

**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం) :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి శాశ్వత హోదా కల్పిస్తూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా కొత్త మ్యాప్‌ను విడుదల చేశాయి. దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఒక రాష్ట్ర రాజధానిని ఖరారు చేస్తూ పార్లమెంట్‌లో చట్టం చేసిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు-2026కు పార్లమెంట్ ఆమోదం తెలపడంతో, అమరావతికి తిరుగులేని అధికారిక హోదా దక్కింది. 2024 జూన్ 2 నుండి ఇది అమల్లోకి వచ్చేలా చట్టం చేయడం గమనార్హం. దీంతో గత కొన్నేళ్లుగా సాగుతున్న 'మూడు రాజధానుల' గందరగోళానికి శాశ్వతంగా తెరపడింది. ఏపీ అడ్మినిస్ట్రేటివ్ మ్యాప్‌లో మరో కీలక మార్పు చోటుచేసుకుంది. కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. ఈ నూతన జిల్లాల సరిహద్దులతో కూడిన అధికారిక పటాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం కూడా తన రికార్డుల్లో, భారత అధికారిక మ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని అప్‌డేట్ చేసింది. ఇది దేశవ్యాప్త పరిపాలన అవసరాలకు ప్రామాణికంగా నిలవనుంది.




# హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలను సహించం

- చట్టపరమైన చర్యలకోసం పోరాడుతుంటాం
- టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి హెచ్చరిక



**తిరుపతి,ఏప్రిల్23(ఆర్ఎన్ఎ):** హిందూ దేవాలయాలు, సంప్రదాయాలపై అవమానకర వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలపై హిందూ దేవుళ్లపై అవమానకర వ్యాఖ్యలు పెరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ అంశంలో న్యాయస్థానాలను ఆశ్రయించి భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 298 ప్రకారం కేసులు వేస్తామని భాను ప్రకాశ్ హెచ్చరించారు. ఇటీవల అలాంటి వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు ప్రకాశ్ రాజ్‌పై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేసినట్లు భాను ప్రకాశ్ రెడ్డి గుర్తు చేశారు. సోషల్ మీడియా ద్వారా హిందూ దేవతలపై విమర్శలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు. కొంతమంది హిందూ ధర్మంపై విషం చిమ్ముతూ సోషల్ మీడియా ద్వారా డబ్బులు సంపాదిస్తున్నారని ఆగ్రహించారు. దేవాలయాలు సెక్యులర్ సంస్థలు కాదని.. అవి హిందూ ప్రార్థనా స్థలాలని ఆయన తేల్చి చెప్పారు. ఈ మేరకు దేవాలయాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు హిందువులకు మాత్రమే ఉండాలన్నారు. శ్రీశైలంలో అన్యమతస్తులు సగం జనాభా ఉన్నారన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ అవసరమని.. మేధావులు, రిటైర్డ్ న్యాయమూర్తులతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో దేవాలయాలపై దాడుల విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్డీఏ కూటమి హిందూ సంప్రదాయాల రక్షణకు కట్టుబడి ఉందని భాను ప్రకాశ్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# శస్త్రచికిత్స కారణంగా రాలేకపోతున్నాను

\- నాదెండ్ల మనోహర్‌కు పవన్ కల్యాణ్ ఫోన్

- నాదెండ్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఉప ముఖ్యమంత్రి
- ఈ విషాదం నుంచి మనోహర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు



**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయవేత్త నాదెండ్ల భాస్కరరావు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో నాదెండ్ల భాస్కరరావు కుమారుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు పవన్ కల్యాణ్ ఫోన్ చేసి పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆయనకు, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, తనకు ఇటీవల శస్త్రచికిత్స జరగడం వల్ల తాను కోలుకుంటున్నానని, బయటకు రాలేని పరిస్థితుల్లో ఉన్నానని మనోహర్‌కు వివరించారు. ఈ కారణంగా నాదెండ్ల భాస్కరరావు గారి అంత్యక్రియలకు హాజరు కాలేకపోతున్నందుకు తన విచారాన్ని వ్యక్తం చేశారు. భాస్కరరావు గారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన సీనియర్ నేతను కోల్పోవడం బాధాకరమని అన్నారు. తండ్రిని కోల్పోయిన పుత్రశోకంలో ఉన్న మంత్రి నాదెండ్ల మనోహర్‌ను పవన్ కల్యాణ్ ఓదార్చారు. ఈ తీవ్ర విషాదం నుంచి ఆయన, వారి కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కష్ట సమయంలో దేవుడు వారికి ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ జనసేన పార్టీలో కీలక నేతలుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, తన సహచర నేత కుటుంబంలో జరిగిన ఈ విషాదం పట్ల పవన్ కల్యాణ్ స్పందించిన తీరు ప్రాధాన్యత సంతరించుకుంది.

# వాజ్‌పేయి చెప్పాకే తెలిసింది..


## ఎన్టీఆర్‌కు భారతరత్న రాకపోవడానికి కారణం అదే!

\- ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారంపై లక్ష్మీపార్వతి సంచలన వ్యాఖ్యలు

**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం) :** విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' దక్కకపోవడంపై దశాబ్దాలుగా చర్చ జరుగుతూనే ఉంది. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో నిలిపిన ఆయనకు ఈ గౌరవం దక్కకపోవడంపై పలు సందర్భాల్లో డిమాండ్లు వెల్లువెత్తాయి. అయితే, ఈ పురస్కారం ఎందుకు ఆగిపోయిందో వివరిస్తూ వైసీపీ నేత లక్ష్మీపార్వతి తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన విషయాలు వెల్లడించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న రాకపోవడానికి ప్రధాన కారణం తానేనని, ఈ నిజాన్ని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి స్వయంగా తనతో చెప్పారని ఆమె పేర్కొన్నారు. లక్ష్మీపార్వతి కథనం ప్రకారం.. "ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం నేను ఎంతో ప్రయత్నించాను. ప్రధానులుగా ఉన్న దేవెగౌడ, ఐకే గుజ్రాల్‌లను కలిశాను. ఇద్దరూ తప్పకుండా చేద్దామని మాటిచ్చారు. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత వాజ్‌పేయి గారిని కలిసినప్పుడు ఆయన అసలు సత్యం చెప్పారు. 'మీరు ఎంత ప్రయత్నించినా ఎన్టీఆర్‌కు భారతరత్న రాదు. దానికి కారణం మీరే. ఆయనకు ఇచ్చే పురస్కారాన్ని మీరు అందుకోవడం ఆయన కుటుంబ సభ్యులకు ఇష్టం లేదు. అందుకే వారు అడ్డుకుంటున్నారు' అని వాజ్‌పేయి గారు నాతో స్పష్టంగా చెప్పారు" అని లక్ష్మీపార్వతి వివరించారు. అప్పటివరకు తాను ఎంతో అమాయకంగా అందరినీ కలిశానని ఆమె చెప్పుకొచ్చారు. ఈ విషయంలో టీడీపీ కేవలం నాటకం ఆడుతోందని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ప్రతీసారి ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేయడం, ఆ తర్వాత దాన్ని చెత్తబుట్టలో పడేయడం టీడీపీకి అలవాటుగా మారిందని విమర్శించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం కోటి సంతకాలు సేకరించి అప్పటి రాష్ట్రపతి కేఆర్ నారాయణన్‌కు సమర్పించానని, తన తండ్రికి పురస్కారం కోసం కృషి చేయాలని అప్పట్లో రాజ్యసభ సభ్యుడిగా ఉన్న హరికృష్ణను కూడా కోరానని లక్ష్మీపార్వతి గుర్తుచేసుకున్నారు.

# అనంతబాబు బెయిల్ రద్దుకు పిటిషన్.. అరెస్ట్‌కు రంగం సిద్ధం

- డ్రైవర్ హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు పరారీ
- 5 ప్రత్యేక బృందాలతో పోలీసుల గాలింపు
- సాక్షులను బెదిరించిన వ్యవహారంలో కొత్తగా కేసు నమోదు
- కాకినాడ నివాసం నుంచి బైక్‌పై తప్పించుకున్న ఎమ్మెల్సీ




**అమరావతి, ఏప్రిల్ 23 (నినాదం) :** తన మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక సాక్షులను బెదిరించిన వ్యవహారంలో వైసీపీ ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్ (అనంతబాబు) చిక్కుల్లో పడ్డారు. ఆయనపై కొత్తగా కేసు నమోదు కావడంతో పోలీసులు అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. సుప్రీంకోర్టు విధించిన బెయిల్ షరతులను అనంతబాబు ఉల్లంఘించారని, ఆయన బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో ఆయన పరార్ కాగా, పట్టుకునేందుకు ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాయి. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, ఒడిశాతో పాటు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోనూ ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. డ్రైవర్ హత్య కేసులో తనకు వ్యతిరేకంగా ఉన్న నలుగురు సాక్షులను అనంతబాబు తన అనుచరుల ద్వారా బెదిరించి నట్లు ఆరోపణలు వచ్చాయి. కోర్టులో సాక్ష్యం చెప్పవద్దని, ఇందుకు ప్రతిఫలంగా డబ్బు ఇస్తామని ఒత్తిడి చేయడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు అనంతబా బు సహా మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో అనంతబాబు అనుచరుడొకరిని అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు, డ్రైవర్ హత్య కేసు తదుపరి విచారణ శుక్రవారం జరగనుండగా, అనంతబాబు కోర్టుకు హాజరుకావాల్సి ఉంది. ఒకవేళ హాజరుకాని పక్షంలో ఆయన బెయిల్ రద్దయ్యే అవకాశం ఉంది.

నినాదం
తెలుగు దిన పత్రిక
నిఖార్సైన జర్నలిజం
గురువారం ఏప్రిల్ 23 2026
ninadam.in
EVENING 6 PM
డిజిటల్ ఎడిషన్


# హర్మ్యూజ్ జలసంధిలో కొత్త టెన్షన్.. ఇంటర్నెట్ కేబుళ్లపై ఇరాన్ హెచ్చరిక!

- గల్ఫ్‌లో ఇంటర్నెట్ కేబుళ్ల భద్రతపై ఇరాన్ అనుకూల మీడియా హెచ్చరిక
- హర్మ్యూజ్ జలసంధి గుండా వెళ్లే కేబుళ్లు లక్ష్యంగా మారవచ్చని సూచన
- కేబుళ్లు దెబ్బతింటే గల్ఫ్ దేశాల కనెక్టివిటీకి తీవ్ర విఘాతం తప్పదని ఆందోళన
- ఇది గల్ఫ్ దేశాలకు ఇరాన్ పంపుతున్న వ్యూహాత్మక సంకేతమన్న విశ్లేషకులు



ఢిల్లీ, ఏప్రిల్ 23 (నినాదం): పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ అనుకూల మీడియా నుంచి ఒక కొత్త హెచ్చరిక వెలువడింది. గల్ఫ్ ప్రాంతంలో తదుపరి సంక్షోభం చమురు రవాణా మార్గాల్లో కాకుండా, సముద్ర గర్భంలో ఉన్న ఇంటర్నెట్ కేబుళ్ల ద్వారా రావచ్చని పరోక్షంగా సూచించింది. ఈ పరిణామం గల్ఫ్ దేశాల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. ఇరాన్‌కు చెందిన తస్నీమ్ న్యూస్ ఏజెన్సీ విడుదల చేసిన ఒక నివేదిక హర్మ్యూజ్ జలసంధిలోని సముద్రగర్భ డేటా కేబుళ్ల బలహీనతను ఎత్తి చూపింది. “ప్రమాదవశాత్తు లేదా ఉద్దేశపూర్వకంగానైనా ఒకేసారి అనేక ప్రధాన కేబుళ్లకు నష్టం జరిగితే, పర్షియన్ గల్ఫ్ వ్యాప్తంగా తీవ్ర అంతరాయాలు ఏర్పడతాయి“ అని ఆ నివేదిక హెచ్చరించింది. హర్మ్యూజ్ జలసంధి ఇప్పటికే ప్రపంచ ఇంధన సరఫరాకు కీలక మార్గంగా ఉండగా, ఇప్పుడు డిజిటల్ మౌలిక వసతులకు కూడా అంతే కీలకమైన ప్రాంతంగా మారిందని పేర్కొంది. ఫాల్కన్ (FALCON), ఏఏఈ-1 (AAE-1), సీ-మీ-వీ (SEA-ME-WE) వంటి అనేక ప్రధాన సబ్‌మెరైన్ కేబుల్ సిస్టమ్‌లు ఈ జలసంధి నుంచే వెళ్తున్నాయి. యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, సౌదీ అరేబియా వంటి దేశాలు బ్యాంకింగ్, కమ్యూనికేషన్స్, క్లౌడ్ సేవల కోసం ఈ కేబుళ్లపైనే అధికంగా ఆధారపడి ఉన్నాయి. ఈ హెచ్చరికలకు బలం చేకూరుస్తూ 2024, 2025లో ఎర్ర సముద్రంలో కొన్ని కేబుళ్లు దెబ్బతిన్న ఘటనలను నివేదిక ప్రస్తావించింది. అప్పట్లో ఆ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా మరమ్మతులకు నెలల సమయం పట్టింది. యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులు కూడా గతంలో ఇలాంటి మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుంటామని బెదిరించారు. ఈ నివేదిక కేవలం ఓ అంచనా కాదని, గల్ఫ్ దేశాలకు ఇరాన్ పంపుతున్న వ్యూహాత్మక సంకేతమని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతానికి ప్రత్యక్ష ముప్పు లేనప్పటికీ, ఈ హెచ్చరికతో కంటికి కనిపించని కీలకమైన డిజిటల్ మౌలిక వసతుల భద్రతపై ఆందోళనలు మొదలయ్యాయి.

# హనీ ట్రాప్ కేసులో నిర్లక్ష్యం.. ఇద్దరు సీఐలపై వేటు, వీఆర్‌కు అటాచ్

- కేసు విచారణలో నిర్లక్ష్యం వహించిన సీఐలపై వేటు
- సీఐ శ్రీహర్ష, రాజేంద్రనాథ్‌ను వీఆర్‌కు పంపిన ఉన్నతాధికారులు
- ఎస్పీని ఆశ్రయించడంతో కదిలిన డొంక
- ముఠాలోని ప్రధాన మహిళా నిందితురాలు అరెస్ట్



అనంతపురం, ఏప్రిల్ 23 (నినాదం) : అనంతపురం జిల్లాలో సంచలనం సృష్టించిన హనీ ట్రాప్ కేసులో ఇద్దరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లపై (సీఐ) ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. కేసు విచారణలో తీవ్ర నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలపై సీఐలు శ్రీహర్ష, రాజేంద్రనాథ్‌లను వేకెన్సీ రిజర్వ్(వీఆర్)కు పంపుతూ ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే, అనంతపురం కేంద్రంగా ఎనిమిది మంది సభ్యుల ముఠా ఈ హనీ ట్రాప్ దందాను నడిపినట్లు పోలీసులు గుర్తించారు. ఇందులో ఐదుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ఈ ముఠా ఆర్థికంగా ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని, వారిని ఏకాంత ప్రదేశాలకు రప్పించి, రహస్యంగా వీడియోలు తీసి, ఆ తర్వాత డబ్బు కోసం బ్లాక్‌మెయిల్ చేసేది. వీడియోలను సోషల్ మీడియాలో పెడతామని లేదా తప్పుడు కేసులు పెడతామని బెదిరించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఈ ముఠా బారిన పడి సుమారు 19 మంది బాధితులు మోసపోయినట్లు సమాచారం. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో బాధితులు నేరుగా జిల్లా ఎస్పీ జగదీష్‌ను ఆశ్రయించారు. దీంతో ఉన్నత స్థాయి విచారణ జరిపిన అధికారులు, సీఐ శ్రీహర్ష, రాజేంద్రనాథ్ విచారణలో అలసత్వం ప్రదర్శించినట్లు నిర్ధారించి వీరిని వీఆర్‌కు పంపారు. ప్రస్తుతం ఈ రాకెట్‌లో కీలక పాత్ర పోషించిన ప్రధాన మహిళా నిందితురాలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యవహారంలో మరికొందరు పోలీసుల పాత్రపైనా ఆరోపణలు రావడంతో ఎస్పీ శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. దీంతో ఈ కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## ఇరాన్‌పై యుద్ధం కోసం నెతన్యాహు పలుమార్లు ప్రతిపాదించారన్న జాన్ కెర్రీ

- బుష్, ఒబామా, బైడెన్ వంటి అధ్యక్షులు తిరస్కరించారని వెల్లడి
- డొనాల్డ్ ట్రంప్‌ను మాత్రం నెతన్యాహు ఒప్పించగలిగారన్న మాజీ మంత్రి
- అమెరికా ప్రజలతో అబద్ధాలు చెప్పి యుద్ధానికి పంపవద్దని కెర్రీ హెచ్చరిక



ఢిల్లీ, ఏప్రిల్ 23 (నినాదం): ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు.. ఇరాన్‌తో యుద్ధం చేయాలంటూ గతంలో పలువురు అమెరికా అధ్యక్షులకు ప్రతిపాదించారని, అయితే వారంతా దానిని తిరస్కరించారని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి జాన్ కెర్రీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఓ టీవీ షోలో మాట్లాడుతూ ఆయన ఈ వివరాలు వెల్లడించారు. “ది లేట్ షో విత్ స్టీఫెన్ కోల్బర్ట్“ కార్యక్రమంలో కెర్రీ మాట్లాడుతూ.. “మాజీ అధ్యక్షులు జార్జ్ బుష్, బరాక్ ఒబామా, జో బైడెన్.. అందరూ నెతన్యాహు ప్రతిపాదనకు ‘నో‘ చెప్పారు. ఆ చర్చల్లో నేను కూడా భాగస్వామిని“ అని స్పష్టం చేశారు. శాంతియుత మార్గాలు ఇంకా అందుబాటులో ఉన్నందున వారు యుద్ధానికి అంగీకరించలేదని వివరించారు. అయితే, డొనాల్డ్ ట్రంప్‌ను మాత్రం నెతన్యాహు ఒప్పించగలిగారని కెర్రీ తెలిపారు. ఇరాన్‌లో సులభంగా పాలన మార్పు వస్తుందని, ప్రజలే తిరగబడతారని నమ్మబలికినట్లు చెప్పారు. దీనికి ట్రంప్, “నాకు బాగానే అనిపిస్తోంది“ అంటూ ఉమ్మడి ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఓ నివేదికను ఉటంకించారు. కానీ, నెతన్యాహు అంచనాలు తప్పాయని, అక్కడ అలాంటిదేమీ జరగలేదని అన్నారు. ఇటీవల, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఇరాన్‌పై నెతన్యాహు అంచనాల గురించి ఆయనతో ఫోన్‌లో వాదించినట్లు వార్తలు వచ్చాయి. వియత్నాం, ఇరాక్ యుద్ధాల అనుభవాలను గుర్తుచేస్తూ.. అమెరికా ప్రజలకు అబద్ధాలు చెప్పి వారి పిల్లలను యుద్ధానికి పంపకూడదని కెర్రీ హితవు పలికారు.

## నాసిక్ టీసీఎస్ కేసులో కొత్త మలుపు..

- గర్భస్రావంపై అసభ్య వ్యాఖ్యలంటూ సీనియర్ ఉద్యోగిని ఫిర్యాదు
- నిందితులను సస్పెండ్ చేసినట్లు ప్రకటించిన టీసీఎస్




ఢిల్లీ, ఏప్రిల్ 23 (నినాదం): సంచలనం సృష్టించిన నాసిక్ టీసీఎస్ అనుబంధ బీపీవో సంస్థ లైంగిక వేధింపుల కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా ఆరో బాధితురాలిగా ఓ సీనియర్ ఉద్యోగిని ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గర్భస్రావంతో బాధపడుతున్న తనతో ఓ నిందితుడు అత్యంత అసభ్యంగా ప్రవర్తించాడని, యాజమాన్యానికి ఏళ్ల తరబడి ఫిర్యాదులు చేస్తున్నా చర్యలు తీసుకోలేదని ఆమె తన ఫిర్యాదులో ఆరోపించారు. గత 11 ఏళ్లుగా సంస్థలో పనిచేస్తున్న సదరు బాధితురాలు, ప్రస్తుతం 27 మందికి టీమ్ లీడర్‌గా ఉన్నారు. ఆమె కథనం ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరిలో నిందితుల్లో ఒకడైన తౌసిఫ్ అత్తర్ ఆమె ఆరోగ్యం గురించి అడిగాడు. ఇటీవల గర్భస్రావం కావడంతో అనారోగ్యంగా ఉన్నానని చెప్పగా, అతను అసభ్యంగా ప్రవర్తించాడని తెలిపారు. “సంతానం కోసం అజ్మీర్‌లోని ఓ మౌల్వీ నంబర్ ఇస్తాను, అక్కడికి వెళ్లొస్తే తప్పకుండా పిల్లలు పుడతారు“ అని అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆమె వివరించారు. అంతేకాకుండా, 2022లో జరిగిన ఓ సమావేశంలో మరో నిందితుడు షఫీ షేక్ తన వక్షస్థలం వైపు అసభ్యకరంగా చూస్తూ ఇబ్బంది పెట్టాడని బాధితురాలు గుర్తుచేసుకున్నారు. పలువురు మహిళా ఉద్యోగులు షఫీ షేక్‌పై సీనియర్ మేనేజర్‌కు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా, నిందితులను కేవలం వేరే విభాగాలకు బదిలీ చేయడం మినహా కఠిన చర్యలు తీసుకోలేదని ఆమె ఆరోపించారు. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 9 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. లైంగిక వేధింపులు, బలవంతపు మత మార్పిడి యత్నం, మతపరమైన మనోభావాలను దెబ్బతీయడం వంటి ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరుపుతోంది. ఇప్పటివరకు ఒక మహిళా హెచ్ఆర్ మేనేజర్‌తో సహా 8 మందిని అరెస్ట్ చేశారు. మరోవైపు, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులను సస్పెండ్ చేశామని, వేధింపుల విషయంలో తమ సంస్థ జీరో-టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తుందని టీసీఎస్ ప్రకటించింది.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా పుస్తకాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి

- జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదుల వెల్లువ
- సుమోటోగా స్వీకరించిన కమిషన్

ఢిల్లీ, ఏప్రిల్ 23 (నినాదం): పుస్తకాలు కొనాలని ప్రైవేటు పాఠశాలలు ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో జాతీయ మానవ హక్కుల కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రైవేటు పాఠశాలలు పుస్తకాలు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా, ప్రైవేటు పబ్లిషర్ల పుస్తకాలను కొనుగోలు చేయాలని వివిధ ప్రైవేటు స్కూళ్లపై ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఫిర్యాదులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ప్రైవేటు పాఠశాలల ఏకపక్ష నిర్ణయాలు, తల్లిదండ్రులపై మోపుతున్న ఆర్థిక భారంపై మానవ హక్కుల కమిషన్‌కు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. దీనిని సుమోటోగా స్వీకరించిన కమిషన్, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ప్రైవేటు పాఠశాలలు కేవలం కమిషన్లు వచ్చే పబ్లికేషన్లనే కొనాలని బలవంతం చేయడంపై వివరణ కోరింది. జాతీయ స్కూల్ బ్యాగ్ విధానం ప్రకారం, విద్యార్థులపై పుస్తకాల భారం తగ్గించాలని, అనవసరమైన ప్రైవేటు పబ్లికేషన్స్ పుస్తకాలను రుద్దకూడదని నిబంధనలు ఉన్నాయి. ఈ నిబంధనలను చాలా పాఠశాలలు పట్టించుకోవడం లేదని కమిషన్ అభిప్రాయపడింది. ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్యపుస్తకాలనే అమలు చేయాలని ఆదేశించింది. స్కూల్ బ్యాగ్ బరువు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ సూచించింది. పాఠశాల ఆవరణలోనే లేదా ప్రత్యేక దుకాణాల్లోనే పుస్తకాలు కొనుగోలు చేయాలనే ఒత్తిడి చేయకూడదని తెలిపింది. ప్రైవేటు పాఠశాలల తీరుపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తీసుకున్న చర్యలపై నివేదిక అందించాలని రాష్ట్ర ప్రభుత్వాల విద్యా శాఖ కార్యదర్శులను కమిషన్ ఆదేశించింది.

## ఆటో డెబిట్ చెల్లింపులపై ఆర్‌బీఐ గుడ్‌న్యూస్.. ఇక ఓటీపీ అవసరం లేదు!

ఢిల్లీ, ఏప్రిల్ 23 (నినాదం): కరెంట్ బిల్లు, గ్యాస్, ఓటీటీ సబ్‌స్క్రిప్షన్‌ల వంటి రికరింగ్ చెల్లింపులు చేసేవారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) శుభవార్త చెప్పింది. ప్రతిసారీ ఓటీపీ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండా, రూ.15,000 వరకు ఆటోమేటిక్ చెల్లింపులకు అనుమతిస్తూ నిబంధనలను సడలించింది. దీంతో తరచూ చేసే పేమెంట్లు మరింత సులభతరం కానున్నాయి. వినియోగదారుల సౌలభ్యం కోసం ఆర్‌బీఐ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ బిల్లులకు రూ.15,000 పరిమితి వర్తించనుండగా, బీమా ప్రీమియం, మ్యూచువల్ ఫండ్ సిప్ (సాఖ్రా), క్రెడిట్ కార్డు చెల్లింపుల వంటి వాటికి ఈ పరిమితిని రూ.లక్ష వరకు పెంచారు. ఈ మొత్తానికి మించి లావాదేవీ జరిపితే మాత్రం ఓటీపీ తప్పనిసరిగా ఎంటర్ చేయాల్సి ఉంటుంది. అయితే, ఏదేని సేవ కోసం తొలిసారి ఆటో డెబిట్ ఏర్పాటు చేసుకునేటప్పుడు, మొత్తం ఎంతైనా సరే ఓటీపీని నమోదు చేయడం తప్పనిసరి. ఓటీపీ అవసరం లేకుండా డబ్బులు డెబిట్ అయినప్పటికీ, భద్రత విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. చెల్లింపు జరగడానికి కనీసం 24 గంటల ముందు, ఆ తర్వాత కూడా సంబంధిత బ్యాంకులు వినియోగదారులకు ఎస్సెమ్మెస్ ద్వారా అలర్ట్ సందేశాలు పంపిస్తాయి. ఈ ప్రక్రియ యథాతథంగా కొనసాగుతుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో వినియోగదారులకు సౌలభ్యం పెరగనుంది. ఫోన్‌కు సిగ్నల్ లేకపోవడం, ఓటీపీ ఆలస్యంగా రావడం వంటి కారణాలతో చెల్లింపులు విఫలమయ్యే సమస్యలు ఇక ఉండవు. తద్వారా సేవల అంతరాయంతో పాటు క్రెడిట్ కార్డు, విద్యుత్ బిల్లుల ఆలస్యానికి విధించే జరిమానాల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.

# ట్రక్కు బీభత్సం.. కాలి బూడిదైన 11 మంది ప్రయాణికులు

- ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఘటన
- బ్రేకులు ఫెయిల్ కావడంతో పలు వాహనాలను ఢీకొట్టిన ట్రక్కు
- ప్రమాదంపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశం



మీర్జాపూర్, ఏప్రిల్ 23 (నినాదం) : ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో బుధవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బ్రేకులు ఫెయిల్ అయిన ఒక ట్రక్కు నియంత్రణ కోల్పోయి పలు వాహనాలను ఢీకొట్టడంతో 11 మంది సజీవ దహనమయ్యారు. ఈ ఘటనలో ట్రక్కు డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం బుధవారం రాత్రి 8:30 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. డ్రమాండ్‌గంజ్ లోయ నుంచి లసోడా ప్రాంతం వైపు వస్తున్న ట్రక్కుకు బ్రేకులు ఫెయిల్ కావడంతో అదుపుతప్పింది. మొదట ఓ కంటైనర్‌ను ఢీకొట్టి, ఆపై ఈ రెండు వాహనాల మధ్య చిక్కుకున్న ఒక ఆల్టో కారును నుజ్జునుజ్జు చేసింది. అంతటితో ఆగకుండా ప్రయాణికులతో వెళ్తున్న బొలెరో వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో బొలెరోలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనంలో చిక్కుకుపోయిన ప్రయాణికులు మంటల్లో కాలి బూడిదయ్యారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 11 మంది మరణించినట్లు సీనియర్ పోలీస్ అధికారిణి అపర్ణా రజత్ కౌశిక్ ధ్రువీకరించారు. మృతుల వివరాలు సేకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కొందరి కుటుంబ సభ్యులను గుర్తించి వారికి సమాచారం అందించామని తెలిపారు. ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన ట్రక్కు బీహార్ రిజిస్ట్రేషన్‌తో ఉండగా, మరో ట్రక్కు మధ్యప్రదేశ్‌కు చెందినదిగా పోలీసులు గుర్తించారు. కార్లలో ఒకటి సోన్‌భద్ర జిల్లాకు, మరొకటి మీర్జాపూర్ జిల్లాకు చెందినవని తెలిపారు. ఈ దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోంది.

# తిరుపతి జిల్లాలో తీవ్ర విషాదం.. ఒకే కుటుంబంలో ఐదుగురి మృతి

- తల్లిని, భార్యను హత్య చేసిన వ్యక్తి
- ఇద్దరు పిల్లలతో కలిసి రైలు కిందపడి ఆత్మహత్య
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

తిరుపతి ఏప్రిల్ 23 (నినాదం) : తిరుపతి జిల్లాలో అత్యంత దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి తన తల్లిని, భార్యను హత్య చేసి, ఆ తర్వాత ఇద్దరు పిల్లలతో కలిసి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన నిన్న వెంకటకృష్ణపాలెంలో వెలుగుచూసింది. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. వెంకటకృష్ణ పాలెంకు చెందిన మోహన్ అనే వ్యక్తి నిన్న తెల్లవారుజామున తన కన్నతల్లి చంద్రకళ (65), భార్య హరిత (33) ను గొంతు నులిమి చంపేశాడు. అనంతరం తన ఇద్దరు చిన్నారులు కౌశిక్ (14), హరిణి (12) తీసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. సమీపంలోని వేపకుంట రైల్వే ట్రాక్ వద్దకు చేరుకుని, పిల్లలతో సహా వేగంగా వస్తున్న రైలు కింద దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. రైల్వే ట్రాక్‌పై ఛిద్రమైన మృతదేహాలను గమనించిన స్థానికులు వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతులను మోహన్, అతని పిల్లలుగా గుర్తించారు. మరోవైపు, ఇంటి వద్ద మోహన్ తల్లి, భార్య విగతజీవులుగా పడి ఉండటంతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు రెండు ఘటనా స్థలాలను పరిశీలించి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణానికి దారితీసిన కారణాలపై కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# లెక్చరర్ల మానసిక వేధింపులు.. రంగంలోకి దిగిన విద్యాశాఖ అధికారులు

- కమిషనర్‌కు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసిన విద్యార్థినులు
- నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని వెల్లడి

శ్రీకాకుళం ఏప్రిల్ 23 (నినాదం) : శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇద్దరు అధ్యాపకులు తమను మానసికంగా వేధిస్తున్నారంటూ విద్యార్థినులు చేసిన ఫిర్యాదుపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. కళాశాల విద్యాశాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా ఆదేశాల మేరకు జోన్-1, 2 ఆర్‌జేడీ పీవీ కృష్ణాజీ నిన్న కళాశాలలో విచారణ ప్రారంభించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. విచారణ కోసం కళాశాలకు చేరుకున్న ఆర్‌జేడీ, ఫిర్యాదు చేసిన విద్యార్థినుల నుంచి 16 ప్రశ్నలతో కూడిన పత్రం ద్వారా లిఖితపూర్వక వివరణలు సేకరించారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎన్ స్వామి, ఇతర అధ్యాపకులను కూడా పలు అంశాలపై ప్రశ్నించి వారి నుంచి వివరాలు తీసుకున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల కొందరు విద్యార్థినులు, ఒక రెగ్యులర్ మరియు ఒక ఒప్పంద అధ్యాపకుడు తరగతి గదుల్లో అనుచితంగా ప్రవర్తిస్తూ మానసికంగా వేధిస్తున్నారని కమిషనర్‌కు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశారు. గత కొన్ని నెలలుగా వారి ప్రవర్తన ఇలాగే ఉందని, ప్రిన్సిపాల్ పలుమార్లు హెచ్చరించినా వారిలో మార్పు రాలేదని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విచారణపై ఆర్‌జేడీ పీవీ కృష్ణాజీ మాట్లాడుతూ.. కమిషనర్ ఆదేశాల మేరకే విచారణ జరుపుతున్నానని తెలిపారు. “పూర్తి నివేదికను కమిషనర్‌కు సమర్పిస్తాను, ఆ తర్వాత చర్యలు ఉంటాయి,“ అని ఆయన స్పష్టం చేశారు.

# ఢిల్లీలో దారుణం.. ఐఐటీ విద్యార్థినిపై అత్యాచారం, హత్య

- అత్యాచారం చేసి, ఫోన్ ఛార్జర్‌తో ఉరివేసిన దుండగుడు
- సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు
- ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసై అప్పులు చేసినట్లు విచారణలో వెల్లడి



ఢిల్లీ ఏప్రిల్ 23 (నినాదం) : దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. సీనియర్ బ్యూరోక్రాట్ కుమార్తె, ఐఐటీ గ్రాడ్యుయేట్ అయిన 22 ఏళ్ల యువతి అత్యాచారం, హత్యకు గురైంది. ఆగ్నేయ ఢిల్లీలోని ఈస్ట్ ఆఫ్ కైలాశ్ ప్రాంతంలోని ఆమె నివాసంలో ఈ విషాదం చోటుచేసుకుంది. అఘాయిత్యానికి పాల్పడిన అనంతరం నిందితుడు ఫోన్ ఛార్జర్ కేబుల్‌తో బాధితురాలి గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. ఘటన జరిగిన సమయంలో యువతి ఇంట్లో ఒంటరిగా ఉంది. కుటుంబ సభ్యులు ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి ఆమె అనుమానాస్పద స్థితిలో పడి ఉండటంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఇంట్లోకి ఎవరూ బలవంతంగా ప్రవేశించిన ఆనవాళ్లు లేకపోవడంతో, తెలిసిన వ్యక్తే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నెల క్రితం పనిలోంచి తీసేసిన 19 ఏళ్ల రాహుల్‌ను నిందితుడిగా గుర్తించారు. ఉదయం 6:28 గంటలకు అతడు ఆ ఇంట్లో నుంచి బయటకు వెళ్తున్నట్లు ఫుటేజీలో రికార్డయింది. ద్వారక ప్రాంతంలోని ఒక హోటల్‌లో దాక్కున్న అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు రాహుల్ ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసై, చుట్టుపక్కల వారి వద్ద అప్పులు చేసి తిరిగి చెల్లించకపోవడంతోనే అతడిని పనిలోంచి తీసేశారని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ తెలిపారు. నిందితుడిపై గతంలో అల్వార్‌లో ఒక లైంగిక వేధింపుల కేసు కూడా ఉన్నట్లు విచారణలో తేలింది. అదనపు తాళం చెవి ఉపయోగించి ఇంట్లోకి ప్రవేశించి ఈ దారుణానికి పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం నిందితుడిపై హత్య, అత్యాచారం, దోపిడీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతురాలు డీపీఎస్ ఆర్కే పురంలో పాఠశాల విద్య, ఐఐటీ ఢిల్లీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతోంది. ఆమె మంచి నృత్యకారిణిగా పలు అవార్డులు కూడా గెలుచుకుంది. బాధితురాలి పెద్దన్నయ్య ఓ ఎమ్మెన్సీ కంపెనీలో సీనియర్ పొజిషన్‌లో పనిచేస్తుండగా, ఆమె తల్లి వైద్యురాలు.

# డీఎన్ఏ టెస్టులో తండ్రి కాదని తేలితే భరణం చెల్లించాల్సిన అవసరం లేదన్న సుప్రీంకోర్టు

- వివాహ బంధంలో ఉండగా బిడ్డ పుట్టినా ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేసిన ధర్మాసనం
- చట్టపరమైన అంచనాల కంటే శాస్త్రీయ ఆధారాలకే ఎక్కువ విలువనిచ్చిన న్యాయస్థానం



ఢిల్లీ, ఏప్రిల్ 23 (నినాదం): బిడ్డ బాగోగులు చూసుకోవాలని ఢిల్లీ ప్రభుత్వానికి ఆదేశాల జారీ పిల్లల భరణానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. డీఎన్ఏ పరీక్షలో ఒక వ్యక్తి తండ్రి కాదని నిరూపితమైతే, ఆ బిడ్డకు భరణం చెల్లించమని అతడిని బలవంతం చేయలేమని స్పష్టం చేసింది. వివాహ బంధం కొనసాగుతున్న సమయంలో బిడ్డ పుట్టినప్పటికీ ఈ నిబంధన వర్తిస్తుందని తేల్చిచెప్పింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ, జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్‌కే సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఓ మహిళ దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేసింది. ఓ వ్యక్తి ఇంట్లో మూడేళ్లుగా పనిచేస్తున్న మహిళ.. పెళ్లి పేరుతో ఆ వ్యక్తి తనతో శారీరక సంబంధం పెట్టుకున్నాడని ఆరోపించింది. ఆ తర్వాత 2016 మార్చిలో వారిద్దరూ వివాహం చేసుకోగా, ఏప్రిల్‌లో వారికి ఒక పాప పుట్టింది. కొద్దికాలానికే వారి మధ్య విభేదాలు రావడంతో, 2016 జులైలో ఆ మహిళ కోర్టును ఆశ్రయించింది. తనకు, తన కుమార్తెకు నెలకు రూ.25,000 భరణం ఇప్పించాలని పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా ట్రయల్ కోర్టు డీఎన్ఏ పరీక్షకు అనుమతించింది. ఆ పరీక్షలో సదరు వ్యక్తి ఆ బిడ్డకు తండ్రి కాదని తేలింది. ఈ నివేదిక ఆధారంగా కోర్టు భరణం పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ నిర్ణయాన్ని అప్పీలేట్ కోర్టు, ఆ తర్వాత ఢిల్లీ హైకోర్టు కూడా సమర్థించాయి. హైకోర్టు తీర్పు ప్రకారం, భారత సాక్ష్యాధారాల చట్టంలోని సెక్షన్ 112 ప్రకారం వివాహ బంధంలో పుట్టిన బిడ్డకు చట్టబద్ధత లభించినప్పటికీ, డీఎన్ఏ పరీక్ష ఫలితాలు దాన్ని తోసిపుచ్చగలవని పేర్కొంది. ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా, ధర్మాసనం హైకోర్టు వాదనతో ఏకీభవించింది. చట్టపరమైన ఊహ కంటే తిరుగులేని శాస్త్రీయ ఆధారం (డీఎన్ఏ పరీక్ష) బలంగా నిలుస్తుందని స్పష్టం చేసింది. అయితే, ఈ తీర్పుతో సంబంధం లేకుండా బిడ్డ సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయరాదని పేర్కొంది. ఆ చిన్నారి బాగోగులు, విద్య, ఆరోగ్యం, పోషణ వంటి అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఢిల్లీ ప్రభుత్వ మహిళా, శిశు సంక్షేమ శాఖను ఆదేశించింది.